లాల లాలలా లాలాల లాలల....

ప్రేమ లేదని, ప్రేమించ రాదని... ప్రేమ లేదని, ప్రేమించ రాదని...

సాక్షమే నీవని.. నన్ను నేడు చాటని.. ఓ ప్రియ జోహారులూ....

ప్రేమ లేదని, ప్రేమించ రాదని... సాక్షమే నీవని.. నన్ను నేడు చాటని.. ఓ ప్రియ జోహారులూ....

లాల లాలలా లాలాల లాలల....

మనసు మాసిపోతే మనిషే కాదని... కటిక రాయికైన కన్నీరుందని...

వలపు చిచ్చు రగులకుంటె ఆరిపోదని... గడియ పడిన మనసు తలపు తట్టి చెప్పనీ....

ఉసురుకప్పి మూగవోయి నీ వూపిరి.... ఉసురుకప్పి మూగవోయి నీ వూపిరి....

మోడువారి నీడ తోడు లేకుంటినీ... ప్రేమ లేదని లల లాలలా...

గురుతు చెరిపివేసి జీవించాలని.. చెరపలేకపోతే మరణించాలని...

తెలిసికూడా చెయ్యలేని వెర్రివాడని... గుండె పగిలిపోవు వరకు నన్ను పాడనీ...

ముక్కలలో లెక్కలేని రూపాలలో... ముక్కలలో లెక్కలేని రూపాలలో...

మరల మరల నిన్ను చూసి రోదించనీ....

ప్రేమ లేదని, ప్రేమించ రాదని... ప్రేమ లేదని, ప్రేమించ రాదని...

సాక్షమే నీవని.. నన్ను నేడు చాటని.. ఓ ప్రియ జోహారులూ....

లాల లాలలా లాలాల లాలల....

లల లాలలా లాలాల లాలలా

www.telugulyrics.org